
ప్రజాజ్యోతి
శనివారం । 27। ఏప్రిల్ । 2024
ఖమ్మం

నల్గొండ- వరంగల్- ఖమ్మం

# పట్టభద్రుల కాంగ్రెస్ అభ్యర్థిగా తీన్మార్ మల్లన్న



ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 26 ప్రజా జ్యోతి

నల్గొండ-వరంగల్-ఖమ్మం పట్టభద్రుల ఉపఎన్నికలో తమ పార్టీ అభ్యర్థిగా తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్‌ను బరిలో దింపుతున్నట్లు కాంగ్రెస్ ప్రకటించింది. ఈ మేరకు పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ పేరిట బుధవారం ప్రకటన విడుదల చేశారు. గతేడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో జనగామ నుంచి భారాస అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఎమ్మెల్యేగా గెలుపొందడంతో ఎమ్మెల్సీ పదవీకి రాజీనామా చేశారు. దీంతో ఈ స్థానానికి ఉపఎన్నిక అనివార్యమైంది. ఇప్పటికే ఈ స్థానానికి తుది ఓటరు జాబితాను వెలువరించగా..మొత్తం 4.61 లక్షల మంది పట్టభద్రులు ఓటర్లుగా నమోదు చేసుకున్నారు.

ఉపాధి వేతనం 600 రూపాయలు

# వెంటనే అమలు చేయాలి

### పని ప్రదేశంలో తేళ్లు, పాముల దర్శనం
### ఉపాధి కూలీలకు మెడికల్ కిట్లు పంపిణీ చేయాలి
### ఏఐపీకేఎంఎస్ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తిమ్మిడి హనుమంతరావు డిమాండ

తిరుమలాయపాలెం, ఏప్రిల్ 26, ప్రజా జ్యోతి :



తిరుమలాయపాలెం మండలం బచ్చోడు గ్రామంలో ఉపాధి కూలీల సమస్యలపై పోరాటం చేయాలని అఖిలభారత ప్రగతి శీల వ్యవసాయ కార్మిక సంఘం ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తిమ్మిడి హనుమంతరావు అన్నారు. పని ప్రదేశంలో శు క్రవారం తేళ్లు, పాములు దర్శనమిచ్చాయని అన్నారు. పని ప్రదేశంలో ఉపాధి కూలీలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని. తక్షణమే టెంట్లు మెడికల్ కిట్లు. ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు అందజేయాలని ఆయన అన్నారు. ఉపాధి హామీ కూలీల పనులను పరిశీలించి ఈ విధంగా మాట్లాడుతూ ఇచ్చేది తక్కువ వేతనాలే అయినప్పటికీ వేసవికాలంలో ఎలాంటి ఉపాధి లేక కుటుంబాలను పోషించుకోలేక ఉపాధి పనికి వెళుతున్నారని అన్నారు. నేషనల్ మొబైల్ మానిటరింగ్ సర్వీస్ (ఎన్ ఎం ఎం ఎస్) పేరుతో మొబైల్ యాప్ ని ప్రవేశపెట్టడం కార్మికుల సమస్యలు మొదలు అని అన్నారు. ఉపాధి హామీ కూలీలకు కొలతలతో సంబంధం లేకుండా రోజుకు 600 రూపాయలు ఇవ్వాలి. వారానికి ఒకసారి మాస్టర్ ప్లే సిప్పులను ఇవ్వాలని, పెండింగ్లో ఉన్న వేతనాలను చెల్లించాలని, వారానికి ఒకసారి వేతనాలు చెల్లించాలని, ప్రభుత్వం ప్రమాద భీమా 10 లక్షలు అవకాశం కల్పించాలి. ప్రమాద సేవతో చనిపోయిన కుటుంబాలకు 20లక్షలు ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని, జాబ్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి రెండు వందల రోజులు పని కల్పించాలి రోజుకు 600రూపాయలు వేతనం మిగతా 2లో

లోక్ సభ ఎన్నికలు సజావుగా జరిగేందుకు

# పటిష్టమైన అన్ని చర్యలు తీసుకున్నాము

### - జిల్లా కలెక్టర్




ఖమ్మం ప్రతినిధి, ఏప్రిల్ 26, ప్రజా జ్యోతి

లోకసభ సాధారణ ఎన్నికలు సజావుగా జరిగేందుకు పటిష్ట చర్యలు చేపడుతున్నట్లు ఖమ్మం లోకసభ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. శుక్రవారం నూతన కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో లోకసభ ఎన్నికల సాధారణ పరిశీలకులు డా. సంజయ్ జి. కోల్టే, పోలీస్ పరిశీలకులు చరణ్ జీత్ సింగ్, వ్యయ పరిశీలకులు అరుణ్ ప్రసాత్ కృష్ణ సామి, శంకర ఆనంద్ మిశ్రా, పోలీస్ కమీషనర్ సునీల్ దత్, డిఎఫ్ఓ సిద్దార్థ్ విక్రమ్ సింగ్ లతో కలిసి పాత్రికేయులతో ఇంటరాక్ట్ మిగతా 2లో

# వైభవంగా గురువమ్మ తల్లి సర్వయ్యల కళ్యాణం



కారేపల్లి, ఏప్రిల్ 26, ప్రజా జ్యోతి:

సింగరేణి మండలంలోని పేరుపల్లిలో శ్రీ గురువమ్మ తల్లి సర్వయ్యల కళ్యాణం గురువారం రాత్రి అంగ రంగ వైభవంగా నిర్వహించారు. పచ్చని తోరణాలతో, పందిళ్లతో గురవమ్మ తల్లి దేవాలయం కళకళ లాడగా, పూజారి తూములూరు వెంక ట శాస్త్రి, శ్రీను ల ఆధ్వర్యంలో పూల పందిరి ,పచ్చని తోరణాలు, మంగళ వాయిద్యాలు ,వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య అమ్మవారి కళ్యాణాన్ని అత్యంత వైభవంగా, కమనీయంగా, కన్నుల మిగతా 2లో

# ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు ఎన్నికల విధులను నిర్వర్తించాలి డా. సంజయ్ జి కోల్టే




ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 26 ప్రజా జ్యోతి

ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు ఎన్నికల విధులు నిర్వర్తించాలని ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ సాధారణ పరిశీలకులు డా. సంజయ్ జి. కోల్టే అన్నారు. శుక్రవారం నూతన కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో పోలీస్ పరిశీలకులు చరణ్ జీత్ సింగ్, వ్యయ పరిశీలకులు అరుణ్ ప్రసాత్ కృష్ణ సామి, శంకర ఆనంద్ మిశ్రా, రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్ లతో కలిసి సహాయ రిటర్నింగ్ అధికారులు, నోడల్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సాధారణ పరిశీలకులు మాట్లాడుతూ, నిర్ణీత సమయంలో పనులు పూర్తి చేయాలన్నారు. శాఖలు సమన్వయంతో విధులు నిర్వర్తించాలన్నారు. పోలింగ్, ప్రచారం, వ్యయ పర్యవేక్షణ బృందాలు క్రియాశీలకంగా పనిచేయాలన్నారు. శాంతి భద్రతల విషయంలో ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అన్నారు. పోలింగ్ కు 72 గంటల ముందు ఎంసిసి బృందాలు అప్రమత్తంగా ఉండాలన్నారు. పోలింగ్ సిబ్బందికి శిక్షణా ఎంతో ఉపయోగంగా ఉంటుందని, శిక్షణ ను సద్వినియోగం చేసుకొని, మిగతా 2లో

కుటుంబ పాలన, డబ్బు సంచుల

# కాంగ్రెస్‌కు గుణపాఠం నేర్పాలి

### డా.కళ్యాణ్ నాయక్



ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 26 ప్రజా జ్యోతి

కుటుంబ పాలనకు మారుపేరుగా మారి, ఎన్నికలప్పుడు డబ్బు సంచులతో ఓటర్లను మోసం చేసే కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం చెప్పాలని భారతీయ జనతా పార్టీ గిరిజన మిగతా 3లో

# జాయ్ మెడికల్ షాప్ ప్రారంభించిన వైరా ఎస్ఐ భాగ్యరాజు

వైరా, ఏప్రిల్ 26, ప్రజా జ్యోతి :

వైరా మండల పరిధిలోని ముసలిమడుగు గ్రామంలో జాయ్ మెడికల్ అండ్ జనరల్ స్టోర్స్ షాప్ ను వైరా ఎస్ఐ భాగ్యరాజు బుధవారం ప్రారంభించారు. గ్రామీణ వైద్యుడు విసనపల్లి కృష్ణ ముసలిమడుగు గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన మెడికల్ అండ్ జనరల్ స్టోర్, దాని ప్రథమ చికిత్స కేంద్రాన్ని ఎస్ఐ భాగ్యరాజు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా విసనపల్లి కృష్ణ – గ్రేస్ దీన కుటుంబ సభ్యులు ఎస్ఐ ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్ఐ భాగ్యరాజు మాట్లాడుతూ నాణ్యమైన మందులు ప్రజలకు అందించాలని, గ్రామంలో మంచిపేరు తెచ్చుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు, సరిత, నాగేంద్ర, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి నామ నామినేషన్ పై అభ్యంతరం వ్యక్తం చేసిన రామ సహాయం

ఖమ్మం ఏప్రిల్ 26 ప్రజా జ్యోతి

ఖమ్మం జిల్లా కేంద్రంలో శుక్రవారం ఎంపీ అభ్యర్థుల నామినేషన్ పత్రాల పరిశీలన కార్యక్రమం జరగగా, బి ఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిగా నామా నాగేశ్వరరావు సమర్పించిన అఫిడవిట్ లో ఈడి కేసును పేర్కొనలేదంటూ వారిని తిరస్కరించాలని ఎన్నికల అధికారులను కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రామసహాయం రఘురామిరెడ్డి ప్రపోజల్ కోరారు. దీనితో నామినేషన్ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించి, ఎన్నికల అధికారులు నామ నాగేశ్వరరావు నామినేషన్ను ఆమోదించారు.

# ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు ఎన్నికల విధులను నిర్వర్తించాలి డా. సంజయ్ జి కోల్టే

(మొదటి పేజీ తరువాయి)



విధుల్లో ఎలాంటి పొరపాట్లు జరగకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఓటర్ టర్నోవర్ పెరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. స్వీప్ కార్యాచరణ విస్తృత పరచాలన్నారు. పోలీస్ పరిశీలకులు చరణ్ జీత్ సింగ్ మాట్లాడుతూ, నిఘా పకడ్బందీగా చేపట్టాలని, సీజర్ లపై దృష్టి పెట్టాలని అన్నారు. ఎఫ్ఎస్టీ, ఎస్ఎస్టీ, లోకల్ పోలీసులు తనిఖీలు పెంచాలని ఆయన తెలిపారు. వ్యయ పరిశీలకులు అరుణ్ ప్రసాత్ కృష్ణ సామి, శంకర ఆనంద్ మిశ్రా లు మాట్లాడుతూ, వ్యయ పర్యవేక్షణ పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. సీజర్ ల విషయంలో నియమ నిబంధనలు పాటించాలన్నారు. రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ, ఎన్నికల ఏర్పాట్లను గురించి వివరించారు. ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో 7 గురు సహాయ రిటర్నింగ్ అధికారులు, 7 అసెంబ్లీ సెగ్మెంట్లకు ఉన్నట్లు తెలిపారు. అదనంగా ఇద్దరు సహాయ రిటర్నింగ్ అధికారులు గా డిఆర్డీఓ, జడ్పీ సిఇఓ లు ఉన్నారన్నారు. అందరు ఓటర్లకు ఓటరు సమాచార స్లిప్పుల పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మ్యాన్ పవర్, ఎంసిసి, బందోబస్తు, శిక్షణ, ఎక్సైజ్, ఏఎంఎఫ్, రవాణా, వ్యయ పర్యవేక్షణ, కంట్రోల్ రూం, సువిధ అనుమతులు, పోస్టల్ బ్యాలెట్ తదితర నోడల్ అధికారులు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా నియోజకవర్గంలో చేపడుతున్న చర్యల గురించి వివరించారు. ఈ సమీక్ష లో అదనపు కలెక్టర్లు బి. సత్యప్రసాద్, డి. మధుసూదన్ నాయక్, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, జిల్లా అధికారులుపాల్గొన్నారు.

# వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే

కారేపల్లి,ఏప్రిల్ 26, ప్రజాజ్యోతి:

వైరా మాజీ శాసనసభ్యులు లావుడియా రాములు నాయక్ శుక్రవారం భాగ్యనగర్తండాలో వివాహ కార్యక్రమానికి హాజరయ్యారు.తెలంగాణ రాష్ట్ర ఇన్కమ్ టాక్స్ కమీషనర్ జీవన్ లాల్ అనుచరులు భూక్య రాంకిషోర్ నాయక్– అనూష ల వివాహ వేడుకకు మాజీ ఎమ్మెల్యే రాములు నాయక్ హాజరై నూతన వధువరులని ఆశీర్వదించారు.మాజీ ఎమ్మెల్యే వెంట జడ్పీటీసీ వాంకుడోత్ జగన్,అనిఫ్,బండారు క్రిష్ణ,అజ్మీర వీరన్న,జూపల్లి రాము,కరణ్ సింగ్,కోటి,హారు,తదితరులు పాల్గొన్నారు.

# పటిష్టమైన అన్ని చర్యలు తీసుకున్నాము – జిల్లా కలెక్టర్

(మొదటి పేజీ తరువాయి)




అయ్యారు. ఈ సందర్భంగా ఎన్నికల ఏర్పాట్లపై పాత్రికేయులకు వివరించారు. ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో 1896 పోలింగ్ కేంద్రాలు, 1084 లోకేషన్లలో ఉన్నాయన్నారు. మొత్తం 1631039 మంది ఓటర్లు ఉన్నట్లు, ఇందులో 787160 మంది పురుష, 843749 మంది మహిళా, 130 మంది ట్రాన్సజెండర్లు ఉన్నారన్నారు. గురువారం నుండి ఓటరు స్లిప్పుల పంపిణీ ప్రారంభించినట్లు, 101616 ఓటరు స్లిప్పుల పంపిణీ పూర్తి చేసినట్లు తెలిపారు. ఓటరు స్లిప్పులు కేవలం ఓటర్లకు సమాచారం మాత్రమే నని, పోలింగ్ కేంద్రానికి వచ్చేప్పుడు ఎన్నికల సంఘం సూచించిన ఏదేని గుర్తింపు కార్డు వెంట తేవాలన్నారు. 103 లోకేషన్లలో 230 క్రిటికల్ పోలింగ్ కేంద్రాలను గుర్తించినట్లు ఆయన తెలిపారు. వందశాతం పోలింగ్ కేంద్రాల లోపల సిసి కెమెరాల ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన అన్నారు. పోలీస్ శాఖవారి సలహాల ప్రకారం అవసరమున్న అన్ని పోలింగ్ కేంద్రాల వెలుపల సిసి కెమెరాల ఏర్పాటుచేస్తామన్నారు. జిల్లాలో నిఘాకు 22 ఎఫ్ఎస్టీ, 21 ఎస్ఎస్టీ, 37 ఎంసిసి టీములు ఏర్పాటుచేసినట్లు, 203 మంది సెక్టార్ అధికారులను నియమించినట్లు తెలిపారు. ఎపిక్ కార్డుల పంపిణీకి చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఎన్నికల్లో డబ్బు, మద్యం, ప్రలోభాల నియంత్రణ కు అన్ని చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఇవిఎం ల మొదటి ర్యా%శీ%డమైజేషన్ ప్రక్రియ పూర్తయినట్లు, రెండో ర్యాడమైజేషన్ ఈ నెల 30 నుండి చేపట్టనున్నట్లు తెలిపారు. హెూం ఓటింగ్, పోస్టల్ బ్యాలెట్ కు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

# వైభవంగా గురువమ్మ, తల్లి సర్వయ్యల కళ్యాణం

(మొదటి పేజీ తరువాయి)

పండువగా జరిపించారు. ఈ సందర్భంగా వారు అమ్మ వారి కల్యాణం విశిష్టతను భక్తులకు వివరించారు. ఆలయ ధర్మకర్తలు అమ్మవారికి పట్టువస్త్రాలను సమర్పించారు. కల్యాణోత్సవంతో ఆలయ ప్రాంగణం భక్తులతో నిండిపోయింది.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ పుట్ట నాగేశ్వర్ రావు, వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు,కంచర్ల శ్రీనివాసరెడ్డి,బాణోత్ వీరభద్రు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, భక్తులు, తదితరులు,అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# ఉపాధి వేతనం 600 రూపాయలు వెంటనే అమలు చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

ఇవ్వాలి. పని ప్రదేశంలో ఓఆర్ఎస్, మెడికల్ కిట్లు, మజ్జిగ పాకెట్లు, మంచినీళ్లు టెంటు సౌకర్యం, వైద్య సౌకర్యం, సదుపాయాలు కల్పించాలి. గడ్డ పలుగులు, పారలు, బొచ్చెలు (తట్టలు) ప్రభుత్వమే అందరికీ ఇవ్వాలని ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఎన్ఎంఎంఎస్ లను నుండి ఏపీవో అందరిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి. ఈఎస్ఐ, పిఆర్సి ని అమలు చేయాలని, 12000 రూపాయలు జీవన భృతి అమలు చేయాలని. మహిళలకు 2500 రూపాయలు వెంటనే బ్యాంకు ఖాతాలో వేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అంగిరేకుల పిచ్చయ్య, అంగిరేకుల లింగయ్య, చింతల సోమమ్మ, అంగిరేకుల నాగమణి, దీకొండ రమదేవి, అంగిరేకుల ఉప్పమ్మ, పల్లె వెంకటమ్మ, అచ్చమ్మ, అంగిరేకుల గోపమ్మ, నిమ్మరబోయిన సుక్కమ్మ, ఆనగంటి కలమ్మ, ఆనగంటి బొందమ్మ, యాదగిరి, సుశీల, లోడిగా కలమ్మ, తురక వీరభద్ర, వల్లపు బిక్షం, అంగిరేకుల వెంకన్న, తురక లింగయ్య పాల్గొన్నారు.

# మంత్రి పొంగులేటితో కలిసి రఘురాంరెడ్డి పలు ప్రైవేట్ కార్యక్రమాలకు హాజరు

ఖమ్మం ఏప్రిల్ 26 ప్రజా జ్యోతి



రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తో కలిసి కాంగ్రెస్ ఖమ్మం లోక్ సభ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డి శుక్రవారం ముమ్మరంగా పర్యటించారు. పోలిశెట్టి గూడెంలో కోదండ శ్రీ రామాలయం, రాంక్యాతండాలో శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ ప్రాణ ప్రతిష్ట వేడుకలకు హాజరై.. ప్రత్యేక పూజలు చేశారు. హరిత గార్డెన్స్ లో కైకొండాయి గూడెం కు చెందిన నాగటి ఉపేందర్ కుమార్తె వివాహానికి హాజరై దీవించారు. శ్రీ లక్ష్మీ చంద్ర గార్డెన్స్ లో కొత్తకొండ కొండల్ రావు కుమార్తె, లక్ష్మీ గార్డెన్స్‌లో గుండా దామోదర్ రెడ్డి కుమారుని వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. దానవాయిగూడెంలో చిన్నారి శుభకార్యానికి వెళ్లి దీవించారు.

# కాంగ్రెస్‌కు గుణపాఠం నేర్పాలి

(మొదటి పేజి తరువాయి)



మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కళ్యాణ్ నాయక్ పిలుపునిచ్చారు. మోడీ ని మూడో సారి ప్రధానిగా చేయాలనీ, విద్యావంతుడు, సేవాతత్పరుడు అయిన తాండ్ర వినోద్ రావును ఖమ్మం ప్రతినిధిగా పార్లమెంట్ కు పంపాలని కోరారు.

బీజేపీ ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ కార్యాలయం ఆవరణలో శుక్రవారం జరిగిన గిరిజన మోర్చా సమ్మేళనానికి డా.కళ్యాణ్ ముఖ్యఅతిధిగా హాజరై ప్రసంగించారు. ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గంలో గతంలో కాంగ్రెస్ , కమ్యునిస్ట్ , టీ ఆర్ ఎస్ పార్టీలకు అవకాశం ఇచ్చారని, ఈ సారి భారతీయ జనతా పార్టీ కి అవకాశం ఇవ్వాలని కోరారు. ఖమ్మంలో తాండ్ర వినోద్ రావుని గెలిపించి నరేంద్ర మోడీ కి కానుకగా ఇవ్వాలని కోరారు.

ఖమ్మంలో పొంగులేటి శ్రీనివాస రెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు, భట్టి విక్రమార్క, నామా నాగేశ్వర రావు కుటుంబాల ఆధిపత్యం సాగుతోందని తెలిపారు. కుటుంబపాలన సాగించే పార్టీలకి దూరంగా ఉండాలని అయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. డబ్బుసంచులతో వచ్చిన కాంగ్రెస్ అభ్యర్థికి గుణపాఠం చెప్పాలని సూచించారు. ఆచరణ సాధ్యం కానీ హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజలని మోసం చేస్తోందని అన్నారు.

సమ్మేళనానికి అధ్యక్షత వహించిన జిల్లా గిరిజన మోర్చా అధక్షుడు రవి రాథోడ్ మాట్లాడుతూ– భారతీయ జనతా పార్టీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు వివరించి ఓటు అర్ధించాలని చెప్పారు. ఇవి నరేంద్ర మోడీ కి , రాహుల్ గాంధీకి మధ్య జరుగుతున్న ఎన్నికలని రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లక్ష్మణ్ నాయక్ చెప్పారు. 75 ఏళ్ల స్వతంత్ర భారతంలో గిరిజనులు ఆత్మ గౌరవం తో జీవిస్తున్నారని, మారుమూల గ్రామంలో జన్మించిన ద్రౌపది ముర్ము ని దేశ ప్రథమ పౌరురాలిగా చేసిన ఘనత మోడీ కి దక్కుతుందని అన్నారు.

నిజాయితీ , సేవా దృక్పథం కలిగి ఎన్నో స్వచ్ఛందసంస్థల ద్వారా వేలాది మంది గిరిజన యువతకి సహకరించిన ఘనత తాండ్ర వినోద్ రావు కి దక్కుతుందని వక్తలు కొనియాడారు. భద్రాద్రి–కొత్తగూడెం పర్యటనలో ఉన్న అభ్యర్థి వినోద్ రావు ప్రతినిధిగా సమ్మేళనంలో పాల్గొన్న వినీత్ మాట్లాడుతూ–నాయకులు, కార్యకర్తలు వచ్చే 15 రోజులు శ్రమిస్తే, విజయం ఖాయమై వచ్చే ఐదేళ్లలో అనేక పదవులు వారిని వరిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి దొడ్డ అరుణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భూక్యా శ్రీనూ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి నున్న రవి కుమార్, శ్యామ్ రాథోడ్, నాయకులు మోహన్ నాయక్, గుగులోతు నాగేశ్వర రావు, అట్యా నాయక్, కల్తీ రాం ప్రసాద్, భాన్య నాయక్, అజ్మీరా కిషన్ నాయక్ తదితరులు ఈ సమ్మేళనంలో పాల్గొన్నారు.

---

### ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు మరియు క్రైస్తవులు ఓట్లకే తప్ప

# ఎన్నికల బరిలో నిలబడటానికి పనికిరారా..

### –కాంగ్రెస్ పార్టీ రెబల్ ఎంపీ అభ్యర్థి మద్దిశేటి అజయ్ బాబు (ఎర్రప్ప)...

ఖమ్మం ఏప్రిల్ 26 ప్రజా జ్యోతి




ఖమ్మం నగరంలో స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ రెబల్ ఎంపీ అభ్యర్థి మద్దిశేటి అజయ్ బాబు (ఎర్రప్ప) మాట్లాడారు . 70 మంది స్వతంత్ర అభ్యర్థులు ఈ లోకసభ ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థులుగా నామినేషన్ వేయడం చాలా సంతోషకరంగా ఉందని గెలుపు ఓటమి అనేది ప్రజలే నిర్ణయిస్తారు . ఇన్ని సంవత్సరాలు కూడా అగ్రకులాలే పరిపాలించాయి . ఒకసారి బహుజనులకు అవకాశం ఇచ్చి చూడండి . బలం , ధనం , కులం కలిగిన వ్యక్తులే ఆ మూడు పార్టీలకు అవసరం . లోకసభ ఎన్నికలలో బిజెపి , బిఆర్ఎస్ , కాంగ్రెస్ పార్టీలు అగ్రకులాలకే అభ్యర్థులు అవకాశం ఇచ్చారు కానీ అన్నగారిన కులాలకు ఎందుకు అవకాశం ఇవ్వట్లేదు . దళిత బహుజనులు అంతే మీకు అంత చులకన ? ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలు ఓట్ల వెయ్యడానికే తప్ప రాజకీయంలో పోటీ చేయడానికి పనికిరారా... ఇదెక్కడి న్యాయం ? ఓట్లు కూడా ఆ మూడు పార్టీలు ఆ సామాజిక వర్గాన్ని అడిగి వేసుకుంటే బాగుంటుంది కదా !దళిత ఓట్లు ఎందుకు . ఓట్లు మాయి సీట్లు మియా ? ఇప్పటికైనా దళిత బహుజన సోదరులారా మేల్కోండి . పార్టీలలో చాలాకాలం కష్టపడి పనిచేసిన వ్యక్తులు ఉన్నారు . వారిని వదిలేసి చుట్టం చూపుగా వచ్చే పోయే వారిని లోకసభ పోటీలలో ఎంపీ అభ్యర్థులుగా ప్రకటించడం ఎంతవరకు కరెక్టు అనేది కాంగ్రెస్ పార్టీ , బిజెపి పార్టీ ఆలోచించాలి . బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నామ చేసిన అభివృద్ధి ఏంటి ఏం మొహం పెట్టుకొని ఓట్లు అడుగుతున్నారు . బిజెపి మళ్లీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మారుస్తాం అన్నటం ఎంతవరకు కరెక్ట్ , క్రిస్టియన్లకు , ముస్లింసులకు ఓటు రద్దు చేస్తామంటరు అలాగే రిజర్వేషన్ తీసేస్తామంటారు ప్రధాని నరేంద్ర మోడీ దీనికి ఖమ్మం లోకసభ బిజెపి ఎంపీ అభ్యర్థి తాండ్ర వినోద్ కుమార్ వివరణ ఇవ్వాలి . కాంగ్రెస్ పార్టీ నుండి మల్లు నందిని , రాయల్ నాగేశ్వరరావు , పొదిలా వీరయ్య లాంటి వారిని , సీనియర్ నాయకులను కాదని మరియు పార్టీని నమ్ముకుని ఉన్న వ్యక్తులను కూడా కాదని కొత్తవరైన రామ సహాయం రఘురాంరెడ్డిని లోకసభ ఎంపీ అభ్యర్థిగా ఎన్నుకోవడం వెనక ఉద్దేశమేంటి . కులం పేరుతో , ప్రాంతీయ పేరుతో , మతం పేరుతో చేసే పార్టీలు పార్టీలే కాదు . ఓటు కలిగిన ప్రతి ఒక్కరూ ఒకసారి ఆలోచించి పార్టీని చూసి కాదు వ్యక్తిని చూసి ఓట్టు వెయ్యాలని కాంగ్రెస్ పార్టీ రెబల్ ఎంపీ అభ్యర్థి మద్దిశేటి అజయ్ బాబు (ఎర్రప్ప) అన్నారు . ఈ కార్యక్రమంలో సి.ఎం.డి.ఎఫ్ నేత వేములపల్లి తిమోతి , బి.యం.పి జిల్లా అధ్యక్షుడు మట్టి తిమోతి , టి.వై జేఏసీ నేత స్టాలిన్‌పాల్గొన్నారు .

---

### ఖమ్మం పార్లమెంట్ స్థానంలో

# నలుగురు అభ్యర్థుల నామినేషన్ తిరస్కరణ



ఖమ్మం ప్రతినిధి, ఏప్రిల్ 26, ప్రజా జ్యోతి

లోక్ సభ సాధారణ ఎన్నికలలో 17–ఖమ్మం పార్లమెంటు స్థానంలో 4 గురు అభ్యర్థుల నామినేషన్ పత్రాలను తిరస్కరించడం జరిగిందని ఖమ్మం పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ శుక్రవారం తెలిపారు. నాల్గవ విడతలో పోలింగ్ జరుగనున్న ఖమ్మం పార్లమెంటు నియోజకవర్గంలో ఏప్రిల్ 18 నుంచి ఏప్రిల్ 25 వరకు 45 మంది అభ్యర్థులు 72 సెట్ల నామినేషన్ పత్రాలు సమర్పించారని రిటర్నింగ్ అధికారి తెలిపారు. ఏప్రిల్ 26న శుక్రవారం రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ఖమ్మం పార్లమెంట్ స్థానానికి నమోదైన నామినేషన్ పత్రాలను పరిశీలించి భారత ఎన్నికల కమీషన్ నిర్దేశించిన నిబంధనల ప్రకారం అన్ని వివరాలు పూర్తిగా సమర్పించిన 41 మంది అభ్యర్థుల నామినేషన్ పత్రాలను ఆమోదించామని, వివరాలు అసంపూర్తిగా ఉండి, ఈసి నిబంధనలు పాటించని కారణంగా 4 గురు అభ్యర్థుల నామినేషన్ పత్రాలను తిరస్కరించినట్లు ఖమ్మం పార్లమెంటు ఎన్నికల రిటర్నింగ్ అధికారి వి.పి. గౌతమ్ తెలిపారు.

# మత్స్యకారుడు కుటుంబంలో చదువుల సరస్వతి

### ఇంటర్ ఫలితాల్లో అత్యధిక మార్కులు

### ఘనంగా సన్మానించిన వైరా మత్స్యకారుల సంఘ అధ్యక్షుడు షేక్ రహీం

వైరా, ఏప్రిల్ 26 , ప్రజా జ్యోతి :

ఖమ్మం జిల్లా కొనిజర్ల మండలం లాలాపురం గ్రామానికి చెందిన షేక్ సైదు హుస్సేన్, షేక్ హుస్సేన్ బి దంపతులు జీవనోపాధి మత్స్యకారులుగా జీవనం కొనసాగిస్తున్నారు. వీరి కుమార్తె షేక్ షహనాజ్ బేగం మైనార్టీ రెసిడెన్షియల్ కాలేజ్ కారేపల్లి లో ఇంటర్ ప్రథమ సంవత్సరం ఎం పీ సీ విభాగంలో 470 మార్కులకు గాను 462 మార్కులు సాధించింది. ఈ మత్స్యకారుడు కుటుంబంలో కూతురు సాధించిన మార్కులు చూసి తండ్రి ఎంతో ఆనందపడ్డాడు అదేవిధంగా మత్స్యకారుడు కుటుంబాలు అందరూ కూడా అభినందించారు. మత్స్యకారుల సంఘ నాయకులు వైరా రిజర్వాయర్ మత్స్య పారిశ్రామిక సహకార సంఘ అధ్యక్షులు షేక్ రహీం, షహనాజ్ బేగం ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో లాలాపురం గ్రామానికి చెందిన మత్స్యకారులు పాల్గొని అభినందించారు.



## క్రికెట్ టోర్నీ విజేతలకు బహుమతుల ప్రదానం చేసిన

# కాంగ్రెస్ ఖమ్మం లోక్‌సభ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డి

ఖమ్మం ఏప్రిల్ 26 ప్రజా జ్యోతి. నగరంలోని అల్లె సాయికిరణ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థాయి టీబీపీఎల్ క్రికెట్ టోర్నీ విజేతలకు కాంగ్రెస్ ఖమ్మం లోక్ సభ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డి బహుమతులు ప్రదానం చేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తాను ఓ మంచి క్రికెటర్ నేనని , కాలేజ్ సమయంలో బాగా ఆడేవాడినని , హెచ్ సీ ఏ లో ప్యాటరన్ గా చేశానని గుర్తుచేశారు . 36 టీములతో ఆడించడం పట్ల నిర్వాహకులను అభినందించారు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పువ్వాల దుర్గాప్రసాద్ , నగర అధ్యక్షులు మహమ్మద్ జావిద్ , జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య , మాజీ కార్పొరేటర్ నాగండ్ల దీపక్ చౌదరి , నాయకులు యడ్లపల్లి సంతోష్ , బోజెడ్ల సత్యనారాయణ , లక్ష్మీ , కొప్పుల చంద్రశేఖర రావు , కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మొక్కా శేఖర్ గౌడ్ , మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్






కంకిపాటి శ్రీనివాసరావు , సయ్యద్ హుస్సేన్ , ఉపేందర్, నవీన్ , లక్ష్మణ్ , జహీర్ , ఆసీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## సొంతగూటికి చేరిన ఖమ్మం జిల్లా నేతలు




ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 26 ప్రజా జ్యోతి.

హైదరాబాద్ గాంధీభవన్లో ఖమ్మం జిల్లాకు చెందిన పలువురు ముఖ్య నాయకుడు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలో చేరిన వారిలో కొత్తగూడెం నుండి ఎడవల్లి కృష్ణ, సత్తుపల్లి నుండి మాజీ మంత్రి అంబానీ చంద్రశేఖర్, రామచంద్రనాయక్, కామేపల్లి జడ్పిటిసి భాను ప్రవీణ్ కుమార్ నాయక్ హస్తం గూటికి చేరారు. ఈ సందర్భంగా చేరికల కమిటీ చైర్మన్ జగ్గారెడ్డి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. వీరు అసెంబ్లీ ఎలక్షన్ ముందు కాంగ్రెస్ నుంచి బిఆర్ఎస్ లో చేరిన విషయం తెలిసినదే.

## డోర్నకల్ గద్వాల్ రైల్వే లైన్‌ను వ్యతిరేకిస్తూ

# బాధిత రైతులు ఆందోళన

తిరుమలాయపాలెం, ఏప్రిల్ 26, ప్రజా జ్యోతి :



తెలంగాణ రాష్ట్రంలో దక్షిణ మధ్య రైల్వే శాఖ డోర్నకల్ జంక్షన్ నుండి సుమారు 267 కిలోమీటర్ల మేర గద్వాల్ వరకు రైల్వే లైను నిర్మించేందుకు రైల్వే శాఖ అధికారులు భూ సర్వే నిర్వహించారు. పాలేరు నియోజకవర్గంలోని ఖమ్మ రూరల్, తిరుమలయపాలెం, కూసుమంచి మండలాల నుండి రైల్వే లైను వెళ్తుండగా వేల హెక్టార్ల వ్యవసాయ భూమి కోల్పోవాల్సి వస్తుందని కొక్కిరేణి సమీపంలోని అధికారులు రైల్వే లైన్ కోసం మార్కింగ్ చేసిన ప్రదేశంలో వందలాది మంది రైతులు ఖమ్మం వరంగల్ జాతీయ రహదారిపై ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాలేరు నియోజకవర్గంలో ఖమ్మ రూరల్ 20 కిలోమీటర్లు, తిరుమలాయపాలెం మండలం 6 కిలోమీటర్లు, కూసుమంచి 10 కిలోమీటర్లు సుమారు 36 కిలోమీటర్ల మేర రైల్వే లైన్ లో సుమారు 1500 ఎకరాల్లో వ్యవసాయ భూమి కోల్పోతుందని ఈ రైల్వే లైన్ ను వెంటనే నిలుపుదల చేయాలని ఈ రైల్వే ట్రాక్ వల్ల ఈ ప్రాంత రైతులకు గాని ప్రజలకు గాని ఎలాంటి ఉపయోగం లేదని కేవలం వేలకోట్ల రూపాయల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసి గుత్తేదారుల జేబులు నింపడానికేనని వారి ఆవేదన వ్యక్తం చేశారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక మంత్రులు ఈ లైన్ ని వ్యతిరేకిస్తూ కేంద్ర రైల్వే శాఖకు నివేదిక ఇవ్వాలని వాడు కోరారు. లేనియెడల న్యాయస్థానాన్ని ఆశ్రయించి రైల్వే లైను అడ్డుకుంటామని దశలవారీగా రైల్వే లైన్ ను వ్యతిరేకిస్తూ ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ సాదిక్ ఆలీ, ముత్యం ఉప్పల్ రావు, తోట జగన్, చింతలపూడి శ్రీను, గంట కృష్ణ, ఇంటూరి వెంకటేశ్వర్లు, బెల్లం శ్రీనివాస్, చావా వెంకట్రావు, తోట శ్రీనివాస్, సుడిగాలి వెంకటేశ్వర్లు, మల్లెల పాపారావు, ఉపగండ్ల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## గొల్లపూడి వృద్ధాశ్రమంలో అల్పాహారం వితరణ

# వృద్ధులకు చేయుత అందించాలి: గ్రంది ప్రవీణ్

వైరా, ఏప్రిల్ 26 ( ప్రజా జ్యోతి):

వైరా మున్సిపాలిటీ పరిధిలోని టీచర్స్ కాలనీకి చెందిన గ్రంధి ప్రవీణ్ కుమార్ శుక్రవారం తన పుట్టినరోజు సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి వైరా మండలం గొల్లపూడి గ్రామంలోని వృద్ధాశ్రయానికి వెళ్లి అక్కడ ఉన్న వృద్ధులకు అల్పాహారాన్ని ప్రవీణ్ కుటుంబ సభ్యులు స్వయంగా అందించారు. ఈ సందర్భంగా గ్రంధి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఏదో ఒక రూపంలో సేవా కార్యక్రమాల్లో భాగస్వాములై వృద్ధులకు చేయూతను అందించాలని ఆయన అన్నారు. తన పుట్టినరోజు గొల్లపూడి వృద్ధాశ్రమంలో జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంజలి, రజిని ,పద్మ పాల్గొన్నారు.



## వాకింగ్ చేస్తూ.. ఓట్లు అభ్యర్థిస్తూ - కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రఘురాం రెడ్డి వినూత్న ప్రచారం

ఖమ్మం ఏప్రిల్ 26 ప్రజా జ్యోతి. కాంగ్రెస్ లోక్ సభ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డి గురువారం సాయంత్రం నగరంలోని గొరిల్లా పార్క్ సమీప వాకర్స్ ప్యారడైజ్ లో, ట్యాంక్ బండ్ వద్ద ఓట్లు అభ్యర్థించారు. కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ తో కలిసి వాకింగ్ చేస్తూ.. అక్కడ వాకింగ్ చేస్తున్నవారిని పలకరిస్తూ... ఓట్లు అభ్యర్థించారు. అమ్మా..అక్కా.. అంటూ ఆప్యాయంగా మాట్లాడించారు. చేతి గుర్తుపై ఓటేసి.. తనను ఎంపీగా అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజా సంక్షేమ పాలన కోసం కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రావాల్సిన అవసరం ఉందని వివరించారు.

# శ్రీ దాసాంజనేయస్వామి విగ్రహ ధ్వజ శిఖర యంత్ర ప్రతిష్ట

ఎర్రుపాలెం, ఏప్రిల్ 26, ప్రజాజ్యోతి:

మండల కేంద్రంలోని నూతన శ్రీ దాసాంజనేయస్వామి నూతన ఆలయ నిర్మాణం చేసుకొని అంగరంగ వైభవంగా విగ్రహ పునః ప్రతిష్ట, ధ్వజస్తంభ, శిఖర, యంత్ర, ప్రతిష్ట, కార్యక్రమాన్ని కొత్తూరు రాజేశ్వర శాస్త్రి ఆధ్వర్యం లో గత ఐదు రోజులుగా పూజా కార్యక్రమం నిర్వహించి ప్రతిష్టించారు. ఉదయం ప్రాత:కాల సమయమున మంగళ వాయిద్యాలతో ఆలయంలో మావిడకు తోరణాలు కట్టారు. తదుపరి విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవాచనం, మండపారాధనలు, దేవస్థాన అర్చకులు కొత్తూరు రాజేశ్వర శాస్త్రి ఆధ్వర్యంలో వేద పండితులుచే మహెూత్సవం రమణీయంగా విగ్రహ ధ్వజ శిఖర యంత్ర ప్రతిష్ట జరిపించారు.

ఈ కార్యక్రమంలో వేలకొద్ది భక్తులు పాల్గొని స్వామివారి దర్శనం చేసుకున్నారు. విచ్చేసిన భక్తులకు వేసవి తాపం దృశ్య మజ్జిగ, శీతల పానీయం అందించినారు. వచ్చిన భక్తుల అందరికీ అన్న ప్రసాదము వితరణ చేసినారు.





# పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా ఓటర్ స్లిప్‌ల పంపిణీ

తిరుమలాయపాలెం, ఏప్రిల్ 26, ప్రజా జ్యోతి :









పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా తిరుమలాయపాలెం మండల పరిధిలో తిరుమలాయపాలెం, మేడిద పల్లి, పిండిప్రోలు, ఎర్రగడ్డ, కొక్కిరేణి, తిమ్మక్కపేట, జల్లేపల్లి, ఆయా గ్రామాల్లో బి ఎల్ వో లు ఇంటింటికి తిరిగి వాటర్ స్లిప్‌ల పంపిణీ చేయడం జరిగింది. పార్లమెంట్ ఎన్నికలలో అర్హులందరూ ఓటు హక్కు వినియోగించుకునేందుకు వీలుగా వారి పోలింగ్ కేంద్రం, బూత్‌ల వివరాలతో కూడిన ఓటర్ స్లిప్‌లను ఎన్నికల అధికారులు శుక్రవారం పంపిణీ చేశారు. మే 13 న ఖమ్మం పార్లమెంటు స్థానానికి ఎన్నికలు జరగనుండగా ఓటు హక్కు పై అవగాహన కల్పించారు ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు ఓటు హక్కు వజ్రాయుధమని ఓటు హక్కు పై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని సూచించారు ప్రతి ఒక్కరూ విలువైన ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని అవగాహన కల్పిస్తూ ఓటర్ స్లిప్ ల ను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో సెక్టోరియల్ అధికారులు శ్రీమతి ఉదయ్ శ్రీ, గోపాలరావు, సూపర్వైజర్ మధు, పంచాయతీ కార్యదర్శులు సాలే ఉపేందర్, బాలాజీ, సుస్మిత, అంగన్ వాడి టీచర్లు పదముముత్తం స్వరూప, సల్వాది పద్మ, పప్పుల కవిత, సాలె నిర్మల, విజయరాణి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను

# ఆశీర్వదించిన మాజీ మంత్రి

దేవరుప్పుల ఏప్రిల్ 26, (ప్రజాజ్యోతి):

మండలంలో పెద్దమదూరు పర్రేల తండా గ్రామానికి చెందిన బానోత్ అచ్చుమ్మ నరసింహ కూతురి వివాహం శుక్రవారం అంగరంగ వైభవంగా జరిగింది. ముఖ్య అతిథిగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో జనగామ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాం రెడ్డి, మాజీ ఎంపీపీ కొల్లూరి సోమన్న, కొడకండ్ల మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుతాటి నరసింహులు, పాలకుర్తి నియోజకవర్గ యూత్ అధ్యక్షులు గడ్డం రాజు, మండల పార్టీ ఉపాధ్యక్షులు నల్లా ఉమేష్, యువజన నాయకులు వంగా అర్జున్, మండల పార్టీ యుత్ అధ్యక్షులు బానోత్ నవీన్ నాయక్, పానుగంటి కృష్ణ, రోశాలు, బానోత్ కిరణ్, దేవా, రవి, లింగం, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

